RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 55 పేజీలు: 08 ఆదివారం 10 ఆగస్టు 2025

# మాజీ మంత్రి మల్లారెడ్డి గుడ్ బై?



ప్రజా గొంతుక డెస్క్ మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయంగా బీజేపీ వైపు లేదా టీడీపీ వైపు.. టీఆర్ఎస్ వైపు అన్నది కాదన్నారు. ప్రస్తుతం టీఆర్ఎస్లో ఉన్నాను..తాను ఏ పార్టీ వైపు చూసే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. తనకు 73 సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏ వైపుకు చూడాల్సిన అవసరం ఏముందని మల్లారెడ్డి అన్నారు. ఎంపీ, మినిస్టర్, ఎమ్మెల్యే అయిన ఇంకా నేను మూడేళ్ల ఉంటానని మల్లారెడ్డి తెలిపారు. అసలు రాజకీయాలే వద్దని అనుకుంటున్నాను. ఇక ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని భావిస్తున్నాని మల్లా రెడ్డి తెలిపారు.

# 334 పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయని 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించిందిరిజిస్టర్ అయిన ప్రతి రాజకీయ పార్టీ నిరంతరం ఎన్నికల్లో పాల్గొనాలి. అయితే 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ అభ్యర్థులను నిలబెట్టలేదని ఈసీ తెలిపింది. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలో వారి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో బయటపడిందని స్పష్టం చేసింది.






# వారం రోజులు వర్షాలే వర్షాలు

ప్రజా గొంతుక డెస్క్ భారత వాతావరణం శాఖ వెల్లడించిన రిపోర్టు ప్రకారం.. శనివారం కోస్తాంధ్ర, యానాం, రాయలసీమలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే తెలంగాణలో ఆగస్టు 9 నుంచి 14 వరకు పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల్లో వచ్చే ఐదు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి.

# భారత్ జోడో యాత్ర లా పాదయాత్ర

ప్రజా గొంతుక డెస్క్ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర తలపించేలా పాదయాత్ర జరిగిందన్నారు.కొత్త పెన్షన్ లు ఇవ్వాలని ఎక్కువ విజ్ఞప్తులు వస్తున్నాయని తెలిపారు.42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయం లో మా కమిట్మెంట్ ను శంకిచాల్సిన అవసరం లేదని మహేష్ గౌడ్ తెలిపారుతెలంగాణ లో బీసీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్న మహేష్ గౌడ్ అది కూడా కాంగ్రెస్ లోనే అవుతారన్నారు. సీఎం కు నాకు మధ్య విభేదాలు ఉన్నట్లు కొందరు విష ప్రచారం చేస్తున్నారు.నాకు ,సీఎం మధ్య మంచి రిలేషన్ ఉంది కాబట్టే... రిజర్వేషన్ల పై ఇంత వరకు పోరాడమని వివరించారు. పదేళ్ళ నేనే సీఎం అని రేవంత్ రెడ్డి అనడం లో తప్పు లేదు..మా ప్రభుత్వం పై కాన్ఫిడెన్స్ పెంచడం కోసం సీఎం అలా మాట్లాడడం మంచిదేనని సమర్థించారు. పీసీసీ గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి వేరు.. సీఎం రేవంత్ రెడ్డి వేరని తెలిపారు.అసెంబ్లీ లో బీసీ బిల్లు కు మద్దతు ఇచ్చిన బీజేపీ, కేంద్రం లో బిల్లు పాస్ చేయనివ్వడం లేదని ఆరోపించారు.





# ఫోన్ ట్యాపింగ్‌పై బండి సంజయ్ సవాల్

ప్రజా గొంతుక డెస్క్ నీలా కొంపలు ముంచే తెలివి నాకు లేదు' అంటూ ఎదురుదాడి చేశారు.బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. భార్యాభర్తల ఫోన్లు వినేందుకు కొంచెమైనా సిగ్గు ఉండాలని, ఇది కేవలం కేటీఆర్ లాంటి వారికే సాధ్యమని విమర్శించారు. తన ఫోన్ ట్యాప్ చేయించింది కేటీఆరే అని ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయంపై ఎక్కడైనా, ఎప్పుడైనా ప్రమాణం చేయడానికి తాను సిద్ధమని సవాల్ విసిరారు.



# ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు

ప్రజా గొంతుక డెస్క్ గ్రామ పంచాయతీ భవనం మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు.సోలార్ విద్యుత్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కేబినెట్ విధాన నిర్ణయం తీసుకున్నదన్నారు. ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.

# రాజీనామా చేసి బిజెపి లో చేరండి



ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎవరైనా మా పార్టీలకి రావాలంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రావాలన్నారు తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మూడు నెలలోపు ఎమ్మెల్యేలను డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు. డిస్ క్వాలిఫై చేయకపోతే స్పీకర్ పక్షపాతి అని సంకేతం ఇచ్చినట్లే అన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 10 ఆగస్టు 2025

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో రాఖీ పౌర్ణమి ప్రత్యేక పూజలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 09: మెదక్ జిల్లా. శివంపేట మండలం, సికిందల్లపూర్ గ్రామ సమీపంలోని స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణమాసం రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించిన ఆలయ పూజారులు, ధనంజయ శర్మ, రాఖీ పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో పట్టు వస్త్రాలతో స్వామివారిని అందంగా అలంకరించి, ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రోటరీ ఆధ్వర్యంలో బాలసదన్ లో రక్షాబంధన్ కార్యక్రమం...

సామాజిక సేవకు ముందుకు రావాలి..ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో బాలసదన్ లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఎం.స్వరూపా రాణి,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి వారు మాట్లాడుతూ రక్షాబంధన్ కార్యక్రమం ఒకరికి ఒకరు రక్ష గా ఉండాలని అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తోటి వారి పట్ల మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు. సిడీపీఓ ఎం స్వరూపారాణి మాట్లాడుతూ బాలసదన్ లో రోటరీ క్లబ్ వారు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సంతోషంగా ఉందని,రక్షాబంధన్ కార్యక్రమం మన దేశంలో ఆడపడుచుల పండగగా రక్షాబంధన్ ను పిలుచుకుంటారని తెలియజేశారు.ఈ సందర్భంగా చిన్నారులకు పరీక్ష అట్టలను, కంపాక్స్ బాక్స్ మరియు పరీక్ష కిట్టు ను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు శంకర్,ట్రెజరర్ రమణ కుమార్ రోటరీ మెంబర్స్ బాలరాజు, ధనుంజయ్,నాగభూషణం,దత్తాద్రి రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,బాలసదన్ సూపరిండెంట్ సంగమేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే కు రాఖీ కట్టిన మహిళ కాంగ్రెస్ అక్క చెల్లమ్మలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 09 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు,కార్యకర్తలు,అక్కచెల్లమ్మ లు పెద్దసంఖ్యలో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే కు కోలాట నృత్యాలు, శంకు ధ్వనులతో స్వాగతం పలికి ప్రతి ఒక్కరు రాఖీ కట్టి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గం నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన అక్కచెల్లమ్మలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములతో పాటు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు..సోదర, సోదరిమణుల అందమైన అనుబంధానికి ప్రతీకగా, ప్రేమతో పరస్పర రక్షణకు ప్రతిరూపం రాఖీ పండుగ మాత్రమే అన్నారు.రాఖీ పౌర్ణమి ద్వారా అక్కచెల్లమ్మలు మీ అందరి జీవితంలో వెలుగులుజిమ్మేలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# ముస్లింలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ చరణ్ టీవీ సీఈఓ లింగం గౌడ్ ను వెంటనే అరెస్టు చెయ్యాలి

డి.ఎస్.పి గారికి వినతి పత్రం అందజేత మెదక్ ముస్లిం మైనార్టీ నాయకులు ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిది ఆగస్ట్ 9)ముస్లింలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చరణ్ టీవీ సీఈఓ లింగం గౌడ్ ను అరెస్టు చేయాలని మెదక్ మైనార్టీ నాయకులు మెదక్ డిఎస్పి గారికి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా కౌడిపల్లి కి చెందిన చరణ్ టీవీ సీఈఓ లింగం గౌడ్ అనే వ్యక్తి ముస్లింలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ముస్లింల మనోభావాలు కించపరిచే విధంగా రాయలేని భాషలో ముస్లింలను ఉద్దేశించి తిట్టిన సందర్భాలు ఎన్నో అని అతనిని వెంటనే అరెస్టు చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని మెదక్ డిఎస్పీ గారికి వినతి పత్రం అందజేశారుఈ కార్యక్రమంలో హాఫీజ్ మొల్సబ్, డాక్టర్ సూఫీ, ఫాజిల్ ఖాలేదు, ఉమర్,ఉమేర్ తదితరులు పాల్గొన్నారు.








# ఎమ్మెల్యే కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెల్పిన బిఆర్ఎస్ మహిళా విభాగం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 09 ( ప్రజా గొంతుక )సోదర,సోదరీమణుల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకొని శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాలు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళ హారతితో తమ సోదర భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో ప్రతీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని సోదర భావాన్ని తెలిపే రాఖీ పండుగ మరింత ప్రత్యేకమని, నా గెలుపులో ప్రత్యక్షంగా, పరోక్షంగా నా వెంట ఉండి నన్ను ప్రోత్సహించే మహిళమానులందరికీ, మా మహిళా నాయకురాళ్లకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.



# వరంగల్ రూరల్ జిల్లా, చెన్నారావుపేట మండలం -

ప్రజా గొంతుక రిపోర్టర్ ఇంటిలో రాఖీ పండుగ వేడుక. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 09 ఆగస్టు 2025.రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు. రాఖి పండుగ వేడుకలో మా ప్రజా గొంతుక రిపోర్టర్ వి. విష్ణు బాబు, సోదరీమణులు వాసవి ,ఇందిర, కుమార్తె శ్రీజ , కుమారుడు అక్షయ్ , ధర్మపత్ని రాధిక లు పాల్గొన్నారు.



వెంకటాపురం మండలం, ఆగస్టు 9 ప్రజాగొంతుక రిపోర్టర్, సతీష్ :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం, వెంకటాపురం గ్రామం, నందు ఈరోజు పెద్ద ఎత్తున,ఆదివాసి సంఘాలు మరియు, ప్రజాప్రతినిధులు,విచ్చేసి పెద్ద ఎత్తున బహిరంగ సభ పెట్టుకున్నారు. ఆదివాసుల సాంప్రదాయ ముఖ్యమైన, రేలా నృత్యం, కొమ్మునృత్యం, మండలంలోని అంబేద్కర్ బొమ్మ నుంచి ఆటపాటలతో ఆదివాసి సాంప్రదాయమైన మేళతాళాలతో ఎంపీడీవో ఆఫీస్ వరకు భారీ బహిరంగ ర్యాలీ జరిపినారు. ఆదివాసీలతో భారీ బహిరంగ సభ పెట్టుకుని, ముఖ్య నేతలు, మాట్లాడుతూ గిరిజన నాయకులైన మల్లు దొర,గట్టం దొర, అల్లూరి సీతారామరాజు వారు చేసిన ఉద్యమాలు గుర్తు చేసుకున్నారు. వెంకటాపురం మండలం, ఆదివాసీ నాయకులు పూనం సాయి వెంకటాపురం మండల అధ్యక్షుడు కొరసా నరసింహామూర్తి ముఖ్య ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు. నరసింహ మూర్తి గారు మాట్లాడుతూ ఆదివాసీలకి విద్యా వైద్యం గృహవసతి మరియు ఆదివాసుల సాగు చేసుకునే భూములకి పోడు పట్టాలు ఇప్పించాలని రాజకీయ నాయకులను ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు .




# అన్నాచెల్లెళ్ల అనురాగానికి, ప్రేమకు ప్రతీక రాఖీ పండగ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 09: మెదక్ జిల్లా. అన్నా చెల్లెళ్ల అనురాగానికి ప్రేమకు ప్రతిగా నిలిచేది రక్షాబంధనని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ అన్నారు. శనివారం శివంపేట మండలం పిల్లుట్ల తన స్వగృహంలో పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ రాఖీ పండుగ ప్రాముఖ్యతను తెలిపారు. శిశుపాలుడుని వాదించే సమయంలో శ్రీకృష్ణునికి చేతికి కలిగిన గాయానికి ద్రౌపతి దేవి తన కొంగు చీరను కృష్ణుడి చేతికి కట్టిందని, అప్పటినుండి కృష్ణుడు ద్రౌపదికి రక్షగా ఉంటున్నాడు. కనుక రక్షాబంధన్, రాఖీ పౌర్ణమి గా జరుపుకుంటామని తెలిపారు. బండారి గంగాధర్ వందలాది నిరుపేద ఆడపడుచుల వివాహాలకు, పుస్తె మట్టెలు అందజేస్తూ తోబుట్టువుగా అన్నగా నిలుస్తూ, ఆడపడుచుల దీవెనలు పొందుతున్న వ్యక్తిగా చెప్పుకోవచ్చు. ఆడపడుచుల దీవెనలతో భవిష్యత్ రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగించాలని,గంగాధర్ తోబుట్టువులు,ఆడపడుచులు, శ్రేయోభిలాషులు, అక్క చెల్లెలు మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నారు.

# శ్రీ మద్దెలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల మున్సిపాలిటీలోని మణికంఠ నగర్ నందు



ప్రతిష్టించినటువంటి శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయ తొమ్మిదవ వార్షిక బోనాల మహోత్సవం శనివారం రోజున స్థానిక శ్రీ శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమై చౌటుప్పల పురవీధుల గుండా బయలుదేరి చౌటుప్పల బొడ్రాయి చుట్టూ తిరిగి అమ్మవారికి భక్తిశ్రద్ధలతోటి బోనాలు సమర్పించడం జరిగింది. అనంతరం లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించి. మన జిల్లాలోని మొట్టమొదటిసారిగా జోగిని సుధా స్వామి చే రంగం (భవిష్యవాణి) చెప్పడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద వితరణ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి దేవస్థాన అధ్యక్షులు.గుర్రం నరసింహ, ప్రధాన కార్యదర్శి గోశిక అంజయ్య, కోశాధికారి పిల్లలమర్రి యాదగిరి, ఉపాధ్యక్షులు వనం రాజు, చిక్క నరహరి, సహాయ కార్యదర్శి. అందగట్ల ఆనంద్, సున్కి రవికుమార్, సభ్యులు. గోషిక భాస్కర్, కర్నాటి శ్రీనివాసులు, కద వేరు శంకర్, రుద్ర యాదగిరి,గోషిక కరుణాకర్ మహిళా సభ్యులు. కోడి వనిత నరసింహ, వనం జయశ్రీ ధనుంజయ, గడ్డం పద్మశ్రీ దేవి కుమార్, బడుగు పావని జయప్రకాష్, గౌరవ సలహాదారులు. బడుగు శ్రీరాములు, గోశిక అంజయ్య, గో సిక రవి,

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## రాఖీ పౌర్ణమి సందర్భంగా బంధాలను బలపరచుకుందాం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అనుబంధాల ప్రతిరూపం రాఖీ పౌర్ణమి, కుటుంబ వ్యవస్థ మన దేశానికి బలం అని అడ్వకేట్ మండికారి బాలాజీ పేర్కొన్నారు. సనాతన ధర్మం మనకిచ్చిన గొప్ప వరం సోదర%- %సోదరీమణుల బంధం అని ఆయన అన్నారు. “ఒకే కొమ్మ రెమ్మలై, ఆత్మీయపు పువ్వులై, సోదరీమణులు తిలకం దిద్ది చేతికి కట్టే రాఖీ ప్రేమాభిమానాలను పెంపొందిస్తుంది, ‘నేనున్నాన’ అనే భరోసాను ఇస్తుంది, అనుబంధాలను నిలుపుతుంది. నేను నీకు రక్ష%ా% నీవు నాకు రక్ష%ా% మనమిద్దరం మన ధర్మానికీ, దేశానికీ రక్షకులమవుదాం” అని బాలాజీ అభిప్రాయపడ్డారు. ఈ నిండు పౌర్ణమి వేళ ప్రేమానురాగాలను పంచుకుంటూ, ఆత్మీయులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.


## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కామ్రేడ్ రెబ్బాస్ రాములు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, రామన్నపేట నియోజకవర్గం సాధన సమితి గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ రెబ్బాస్ రాములు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం రాఖీ పండుగని పురస్కరించుకొని రామన్నపేట పట్టణంలోని స్వగృహంలో తన సోదరి ఆవుల కళమ్మ రాఖీ కట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నదమ్ముల అక్కచెల్లెళ్ల మధ్య ఉన్న పవిత్రమైన అనుబంధానికి అద్దం పడుతుందని అన్నారు. ఈరోజు సోదరీ తన సోదరుడికి మణి కట్టుకు రాఖీ కట్టి తన ప్రేమను, రక్షణను కోరుతుందని, అందుకు ప్రతి సోదరుడు తన సోదరుని జీవితాంతం రక్షిస్తానని వాగ్దానం చేస్తారని తెలిపారు. మహిళలకు ఎప్పుడు మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవములు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 9( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల



జిల్లా మల్దకల్ మండలం సద్దలోని పల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీ కృష్ణ స్వామి దేవస్థానము నందు బ్రహ్మోత్సవములు ఈ ఆగస్టు మాసంలో 16-08-2025 శనివారము నుండి తేది:18-08-2025 సోమవారము వరకు అంగరంగా వైభవముగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా తేది:17-08-2025 ఆదివారము రోజున శ్రీ స్వామివారి రథోత్సవ కార్యక్రమం,రాత్రి 11 గంటల 45 నిమిషములకు విశేష భక్త జనాభావళి మధ్యన అంగరంగ వైభవముగా నిర్వహించబడును.కావున భక్తులు ఇట్టి శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమములకు హాజరై శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.గ్రామ పెద్దలు మరియు కార్యనిర్వాహణాధికారి శ్రీ స్వయంభు శ్రీ కృష్ణ స్వామి దేవస్థానము, సద్దలోని పల్లి గ్రామము.



## బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కు రాఖీలు కట్టిన మహిళలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 09 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో శనివారం రాఖీ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కు రాఖీలను కట్టిన మహిళలు, మహిళామణులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రత్యేకగా నిలిచి ఈ రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాలభవన్ లో విద్యార్థులచే సాంస్కృతిక కళారూపాల ప్రదర్శన...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 (ప్రజా గొంతుక ):స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా “దేశభక్తిని చాటుదాం” అనే నినాదంతో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థు లకు నాలుగు రోజులపాటు ప్రతిభ పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ఆశన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఉలిగేపల్లి లక్ష్మి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ సంస్థ వద్ద సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతిభ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం సందర్భంగా సోమవారం బాలభవన్ లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులచే సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనను ఏర్పాటు చేయడమైనది. బాలభవన్ లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు, కలెక్టర్ బి.ఎం. సంతోష్ గారు, ఎస్.పి. శ్రీనివాసరావు గారు, డీఈవో అబ్దుల్ గని గారు, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ గారు హాజరవుతారు. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను సకాలంలో బాల భవన్ కు చేరుకొని కార్యక్రమం విజయవంతం చేసేం దుకు కృషి చేయాలని కోరారు.



## బ్రహ్మకుమారిస్ సమాజం ద్వారా రక్షాబంధనం జరుపుకోవడం సంతోషంగా ఉంది.. వజ్రేష్ యాదవ్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధిబోడుప్పల్,రాఖీ పౌర్ణమి రక్షాబంధన్ సందర్భంగామేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గంకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులుతోటకూర వజ్రేష్ యాదవ్ నివాసంలో బ్రహ్మకుమారి సమాజం వారు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గార్లకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో అన్నదమ్ముల సంబంధాన్ని తెలియజేసే గొప్ప పండుగ రాఖీ పౌర్ణమి మహిళను ఒక శక్తిగా పూజించే రాఖీ పౌర్ణమి సందర్భంగా మాతో ఈ రాఖీ పౌర్ణమి పండుగ బ్రహ్మకుమారీస్ వారు మాతో జరుపుకోవడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు .ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఒక్కరికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు .అలాగే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో అన్నాచెల్లెల సంబంధానికి ఒక గొప్ప నిదర్శనం రాఖీ పౌర్ణమి. ఈ రాఖీ పౌర్ణమి బ్రహ్మకుమారి సమాజం వారితో జరుపుకోవడం మాకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు



## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టిన వాకిటి పద్మ అనంతరెడ్డి

భువనగిరి ఆగస్టు 9 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల మాజీ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి నా మీద ఉన్న అభిమానంతో రాఖీ కట్టడం సంతోషంగా ఉందని మీరు రాజకీయాల్లో ఎదగాలని ప్రజాసేవలో ముందుండాలని ఆయన కొనియాడారు




## రాష్ట్ర మంత్రి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టిన వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి

భువనగిరి ఆగస్టు 9 ప్రజా గొంతుక ప్రతినిధి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి శనివారం వలిగొండ మాజీ జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆడబిడ్డ రాజకీయాలలో చురుకుగా రాణించాలని ప్రజాసేవలో ముందుండాలని ఆయన కొనియాడారు

## మాజీ మేయర్ దానగల్ల అనిత యాదగిరికి రాఖీ కట్టిన రాజీవ్ నగర్ మహిళలు



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధిబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ నందు గల రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ దగ్గర రాఖీ పౌర్ణమి “‘రక్ష బంధన్ పండుగ సందర్భంగా రాజీవ్ నగర్ మహిళలు అందరూ 13వ డివిజన్ మాజీ మేయర్ శ్రీమతి శ్రీ దానగల యాదగిరినీ ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగినది. అనంతరం మహిళలు అందరు కలిసి మాజీ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ దానగళ్ళ అనిత యాదగిరి రాఖీలు కట్టి స్వీట్లూ పంచడం జరిగింది.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దానగల్ల యాదగిరి మాట్లాడుతూ నన్ను గుర్తుపెట్టుకొని డబుల్ బెడ్ రూమ్ మహిళ మణులు రాఖీ కట్టడం చాల సంతోషమని మీకు ఎప్పుడూ ఏ అవసరం వొచ్చిన పెద్దన్న లెక్క ముందు ఉండి మీకు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని మీకు అన్ని రకాలుగా సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్రూం అధ్యక్షులు చిప్పల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి అమరేందర్, కోశాధికారి అశోక్,గౌరవ అధ్యక్షులు అన్నందాసు బిక్షపతి,సలహాదారులు రాజగోపాల్,సతోష్ కుమార్, వెంకటేష్,అజీజ్ బాయ్, మహిళలు %ూ% రేణుక, మంగమ్మ, కోకిల రాణి,అమృత,లతమధవి,మంగమ్మ, గాయత్రి, షబానా, మాలతి,మమత,రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల్లకు రక్షణ...రాఖీ

భువనగిరి ఆగస్టు 9 ప్రజా గొంతుక ప్రతినిధి.



అన్నయ్య చేయి
మణికట్టు మీద
బంగారుచెల్లెలు లా
మెరిసింది రాఖీ
సహ తమ్ముడి కుడి హస్తము పైన
రక్షణ కవచంలా రేఖక్క నిలిచింది
రక్త సంబంధాలు.. శ్రావణ మాసాన
రాఖీ పౌర్ణిమ లాగ వెల్లివిరిసాయి...!
అన్నయ్య పైన చెల్లెలు అనురాగం
తమ్ముడి మీద అక్కయ్య అనుబంధం
కలకాలం తోడూ నీడగా వుండాలని
ఎలుగెత్తి చాటి చెప్పింది రక్షాబంధనం...!

సోదరులు చల్ల చల్లగా వుండాలని
ఆడపడుచులకు రక్షణగా వుంటామని
తోడబుట్టిన వారంతా చేసుకునే వేడుకలు
అక్కాచెల్లెలకు అందించు చక్కని కానుకలు..!

కలిమి లేములను.. కులమతాలను
మైమరపించేదే.. నిజమైన రక్షా బంధనం
అందరినీ.. ఆడపడుచులా ఆదరించి
ఆనందంగా మణికట్టుపై రాఖీ కట్టించుకో
ఏకాకీ హృదయమైనా... ఉదయ సాగరమై ఉప్పొంగు..! భద్రతే ఈ రాకి పండగ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 10 ఆగస్టు 2025

## ఐ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధికార ప్రతినిధిగా తీగల శ్రీనివాస్ రావు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఉన్నత విద్యావేత్త, సామాజిక సేవకులు, బహుజన ఉద్యమ నాయకులు, మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డు గ్రహీత తీగల శ్రీనివాస్ రావు ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫెడరేషన్ (%×ఎ=జ%) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు.ఈ నియామక పత్రాన్ని ఐ హెచ్ ఆర్ సి, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది, ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు , హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెం. 12లో గల రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆగస్ట్ 8న అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు మాట్లాడుతూ, "ఎస్సి, ఎస్ టి,బి సి, మైనారిటీలు, ఓసి లలో పేదల హక్కుల పరిరక్షణ కోసం, మానవ హక్కుల కోసం, డా. బి. ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల అమలు కోసం కృషి చేయాలి" అన్నారు.అనంతరంతీగల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, "నా పై నమ్మకంతో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన ఐ హెచ్ ఆర్ సి, అధ్యక్షులు డా. వి. ఎల్. రాజు కి ధన్యవాదాలు. మానవ హక్కుల పరిరక్షణ కోసం, డా. అంబేద్కర్ ఆలోచనలను విస్తృతంగా ప్రజల్లోకి చేర్చడానికి నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చూడాలి





ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 9 )పాపన్నపేట మండల కేంద్రంలో మిన్పూర్ 220/132/33 కేవి సబ్ స్టేషన్ ను కలెక్టర్ పరిశీలించారు.అక్కడ జరుగుతున్న విద్యుత్ సరఫరా మరియు నిర్వహణ ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన పరికరాలు, నిర్వహణ ఏర్పాట్లు, భద్రతా చర్యలు మొదలైన వాటినిపరిశీలించారు.అంతేకాకుండా, సబ్ స్టేషన్ లోని సాంకేతిక పరికరాల పనితీరును పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.సబ్ స్టేషన్ లోని సాంకేతిక సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఆర్టీసీఐటీఐ కాలేజీలో ప్రవేశాలకు ఆహ్వానం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధిహైదరాబాద్: ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులకు టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. హైదరాబాద్ శివారులోని హకీంపేట్‌లో పీజీ ఆర్టీసీ ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎనిమిది, పదో తరగతి విద్యార్హతతో మోటార్ వెహికల్ మెకానిక్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో కోర్సులు అందిస్తున్నట్లు పేర్కొంది. అర్హులైన, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 28లోగా తమ వెబ్‌సైట్‌లో %ట్ట్రిజూ://ఊట్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీఇ.అఅ% దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. వాక్ ఇన్ ఫేజ్‌లో ఆన్‌లైన్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు మరింత సమాచారం కోసం 9100664452, 6302649844, 040-69400000 ఫోన్ నంబర్లను సంప్రదించాలని టీజీఎస్ఆర్టీసీ సూచించింది. మెకానిక్ డీజిల్, వెల్డర్ కోర్సులు ఒక ఏడాది కోర్సులు కాగా.. మెకానిక్ (మోటర్ వెహికల్), పెయింట్ కోర్సులు రెండేళ్ల వ్యవధితో అందిస్తున్నారు. వెల్డర్, పెయింటర్ కోర్సులకు ఎనిమిదో తరగతి విద్యార్హతగా నిర్ణయించారు. ఈ కోర్సులకు ఏడాదికి రూ.16,500 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.



## క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకొనిజెండాఆవిష్కారణ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల పట్టణం శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాస ప్రాంగణంలో క్విట్ ఇండియా దినోత్సవం సందర్బంగా ఉద్యమ జెండాను పట్టణ అధ్యక్షులు తూముల నరేష్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి మాట్లాడుతూ.. 1942 ఆగస్టు 8 న బొంబాయిలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుండి తరిమి కొట్టాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు . క్విట్ ఇండియా ఉద్యమానికి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా ఆజాద్, జవహర్లాల్ నెహ్రూలు నాయకత్వం వహించారన్నారు. స్వతంత్ర పోరాటంలో ఆఖరి ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమమని దాంతోనే మన దేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో భారత దేశం కూడా బ్రిటన్ కి సహాయం చేస్తుంది అని బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటనను వ్యతిరేకిస్తూ మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నస్పూర్ ఛైర్మెన్ సురిమిళ్ళ వేణు, మాజీ వైస్ ఛైర్మెన్ సల్ల మహేష్, లక్షెట్టిపేట్ టౌన్ అధ్యక్షులు ఆరిఫ్, నాయకులు రామగిరి బాణేష్, పుస్కూరి శ్రీనివాస్ రావు, ఖలీద్, ఒడ్డె రాజమౌళి, మోటపలుకుల గురువయ్య, సంజయ్ రావు, కిషన్, మల్లయ్య, నరిగె నరేష్, వెంకటేష్, తాజుద్దీన్, సాయి, రమేష్ నాయక్, జక్కుల కుమార్, రాజన్న, మల్లేష్, సత్యనారాయణ, కిష్టయ్య, తిరుపతి, శంకర్ రావు, నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిదులు, యువజన, బీసీ, ఎస్సి, మైనార్టీ, ఎన్ ఎస్ యూ ఐ మరియు అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొనగలరు.

# నేడు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరిక



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గువ్వల బాలరాజు నేడు అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి వందలాదిమంది కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా పనిచేసిన బాలరాజు, ఒకసారి నాగర్‌కర్నూల్ ఎంపీగా కూడా పోటీ చేశారు. తన ధైర్యసాహస స్వభావం, ప్రజల సమస్యలపై గళమెత్తే తీరుతో 'ఫైర్ బ్రాండ్' నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం అందించడం, యువతతో మమేకమై పనిచేయడం ఆయన ప్రత్యేకత.బాలరాజు బీజేపీలో చేరికతో అచ్చంపేట, పాలమూరు రాజకీయాల్లో చురుకుదనం వచ్చింది. బీఆర్ఎస్‌లో ద్వితీయ శ్రేణి నాయకుల్లో అసంతృప్తి ఉధృతమయ్యే అవకాశమున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ శ్రేణుల్లోనూ ఆందోళన చెలరేగింది. అచ్చంపేటలో ఎక్కడ చూసినా బాలరాజు చేరికపై చర్చలు జరుగుతున్నాయి. బీజేపీ శ్రేణులు మాత్రం ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ, రాబోయే ఎన్నికల్లో ఈ చేరిక పార్టీకి బలాన్నిస్తుందని నమ్మకంగా చెబుతున్నారు.



## రాఘవేంద్ర కాలనీలో జలమయం అయిన రోడ్డు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 9(ప్రజాగొంతుక)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాఘవేంద్ర కాలనీలో రాయచూర్ బైపాస్ రోడ్డు మీదా నిన్న మొన్న నేడు కురిసిన వర్షాలకు జలమయం అయిన రోడ్డు, అలాగే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సంబం ధించిన అధికారులు వెంటనే రోడ్డుమీద నీ రును లేకుండా మళ్ళించాలని కోరారు.




## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి హక్కుల దినంగా ప్రకటించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతోటి ఆదివాసి అంతర్జాతీయ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ తోడం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సుమారు 100 దేశాల్లోని ఆదివాసి అంతర్జాతీయ దినోత్సవం 1982 ఆగస్టు ఒకటో తేదీన మొట్టమొదటి సమావేశం జెనినివాలో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరపాలని సమావేశం ఏర్పాటు చేశారు అప్పటినుండి ఆ తర్వాత అనేక సమావేశాలు జరిపిన సందర్భంగా 1994 నుండి ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఐక్యరాజ్యసమితి తీర్మానం చేయడం జరిగింది ఈ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రపంచంలో ఉన్న ఆదివాసీలు సంస్కృతి సాంప్రదాయాలు వారి యొక్క స్థితిగతుల్లో ఉండే మార్పు రావాలంటే వారి కంటూ ఒక రోజు ఉండాలని అది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం అని జరుపుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. మరి ఈనాటి కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు అనేక ఆదివాసి చట్టాలు జీవోలు ఉన్నప్పటికీ ఆదివాసీల స్థితిగతి లో మార్పు రాలేదని ఎంటెక్లు బీటెక్లు చదివి నిరుద్యోగులుగా కులు పనులకు వెళుతున్నటువంటి పరిస్థితి ఈనాటికీ దాపురించిందని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి ఆదివాసీలకు 100% ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో అవకాశం కల్పించాలని గతంలో ఉన్న జీవో నెంబర్ త్రీ ని పునరుద్ధరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఏజెన్సీ ప్రాంతాల్లో సాగునీరు త్రాగునీరు విద్యా వైద్యం అన్ని సౌకర్యాలు ఆదివాసీలకు అందించాలని ఆయన ప్రభుత్వాలను కోరారు, ప్రపంచ దేశాల్లోనే ఆదివాసి తెగలు భాష సుమారు 7000 తెగలు మాతృభాషాలు మాట్లాడతారని, 5000 సంస్కృతి కళారూపాలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన చేశారు భవిష్యత్తులో ఆదివాసీలందరూ ఏకమై నాకు సాధించుకుందామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ ఎంపీపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, మారాయిగూడెం సమ్మక్క, సారక్క,మడకం మహేంద్ర నాథ్, గ్రామ పటేల్ పూజారి కారం కొమరయ్య, కారం జోగయ్య, సోది చిన్నమ్మి,అర్జున్, సున్నం వెంకటేశ్వర్లు, కారం రామమ్మ, లక్ష్మీదేవి, తోడం జయలక్ష్మి, సందీప్, కారం వెంకటేశ్వర్లు, సాంబయ్య, సోయం భూపతి, జంపన్న , సురేష్, రమణమ్మ, మహాలక్ష్మి ,కామమ్మ అధికారులు పాల్గొన్నారు





## ఆదివాసీల హక్కుల పరిరక్షణ కొరకు పోరాడండి

ప్రజా గొంతుక ఆగస్టు 9 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిములకలపల్లి:ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ.అధ్యక్షతన జరిగిన సదస్సులో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని హక్కుల పరిరక్షణ దినం గా జరుపుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం అన్నారు.ఆగస్టు 9 న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నేడు ప్రజాస్వామ్యవాదులు,ఆదివాసులు అందరూ హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకోవాలసిన అవసరం ఎంతైనా ఉంది అని,ఒకప్పుడు స్వతంత్రంగా స్వచ్ఛంగా అడవులను అనుభవిస్తూ జీవించిన ఆదివాసి ప్రజలు నేడు ఆ హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తిప్పి కొట్టాలని ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసులందరూ తెలుసుకోవాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులను అడవి నుండి దూరం చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని,ఆదివాసులకు అడవిలో నుండి దూరం చేసి వారి హక్కులను కాలరాసే ప్రభుత్వం దుర్మార్గాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఒకప్పుడు స్వతంత్రంగా,స్వేచ్ఛగా అడవులను అనుభవిస్తూ జీవించిన ఆదివాసీ ప్రజలు బ్రిటీష్ సామ్రాజ్యవాదులు భారత దేశాన్ని ఆక్రమించి అడవులను వశపరచుకోవడానికి ప్రయత్నించినప్పుడు గిరిజనులు 75 సార్లు తిరుగుబాట్లు చేసి హక్కులు కాపాడుకున్నారని 1947 ఆగస్టు 15 న అనేక త్యాగాలతో సాధించుకొన్న స్వాతంత్ర్యానంతరం ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి,రక్షణకు భారత ప్రభుత్వం అనేక పథకాలు,ప్రణాళికలు రూపొందించామని, గిరిజనుల కోసం వారి రక్షణ కోసం రాజ్యాంగంలో 5,6 షెడ్యూల్డ్ పొందుపరిచామని,కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని గొప్పగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పుతున్నాయని కానీ ఆదివాసీ,గిరిజనుల బ్రతుకు నేటికి అన్ని రంగాల్లో ముఖ్యంగా విద్య,వైద్యం,ఉద్యోగం,ఉపాధి రంగాల్లో,సామాజికంగా,సాంస్కృతికంగా వెనుకబడి అత్యంత దయనీయంగా వుండటం,హక్కులు హరించివేయబడుతుండటం బాధాకరమైన విషయంఅని అన్నారు.ఇట్టి పరిస్థితుల్లోనే స్వాతంత్ర్యానంతరం కూడా ఆదివాసీ,గిరిజనుల ఉ ద్యమాలు జరుగుతున్నాయి.అభివృద్ధి పేరిట ఆదివాసీ గిరిజనుల జీవనాధారమైన అడవులను,పోడు భూములను,ఖనిజ సంపదను పెట్టుబడిదారీ వర్గాల లాభాల కోసం కొల్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ ప్రయత్నాలను ఎదిరించి ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు ఇదే పరిస్థితి ప్రపంచ వ్యాపితంగా వున్న పరిస్థితుల్లోనే ఐక్యరాజ్య సమితి 1994 నుండి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం.ప్రకటించి అన్ని దేశాలు ఆదివాసీల ప్రయోజనాలకు కృషి చేయాలని ప్రకటించిందని కానీ,అంగీకరించిన భారత ప్రభుత్వం కూడా పాటించటం లేదని అన్నారు.రాష్ట్రంలో కొన్ని చోట్ల ప్రభుత్వం చేపట్టిన అరకొర పథకాలను గొప్పగా ప్రచారం కోసం జరుగుతున్నాయి.కానీ ప్రయోజనం లేదని అన్నారుకేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం మరింత వేగంగా ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని,ప్రస్తుత రాజ్యాంగాన్నే మార్చాలని,ఫాసిస్టు రాజ్యస్థాపన కోసం,ప్రజాస్వామ్య విరుద్ధ విధానాలు అవలంభిస్తున్నదని గిరిజనాభివృద్ధికి నిధులు తగ్గిస్తు అణిచివేత విధానాలు అవలంభిస్తున్నారని అన్నారుమావోయిస్టుల అణిచివేత పేరిట ఆదివాసీ గిరిజనులైన తన దేశ ప్రజలపైనే యుద్ధం చేస్తున్నదని మణిపూర్లో మత దురహంకారంతో తెగల మధ్యఆరని అగ్నిగుండం చేస్తున్నదని కులగణన పేరిట ఆదివాసీ గిరిజనులందరిని హిందువులేనని ప్రకటించే ప్రయత్నం చేస్తున్నదని.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టినా గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలనే అనుసరిస్తున్నదని అన్నారు.సాగులో వున్న పోడు భూములన్నింటికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గిరిజనుల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన పిసా చట్టం,1/70 రెగ్యులేషన్,గిరికిలానీ కమీషన్ సూచనలు ప్రక్కన పెట్టారని ఏజెన్సీ అభివృద్ధి పేరిట చట్ట విరుద్ధంగా ఇసుక,నీరు,అటవీ వనరులు కొల్లగొట్టబడుతున్నారని అన్నారు.సదస్సు అనంతరం పార్టీ ఆఫీసు నుండి మండల ప్రధాన బస్టాండ్ సెంటర్ వరకు అరుణోదయ కళాకారులు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ జిల్లా నాయకులు కల్లూరు కిషోర్ మండల నాయకురాలు నూపా సరోజిని నాయకులు ఎర్ర గొర్ల రామారావు వెలకం చలమన్నా బండారు నాగేంద్రబాబు నాయకులు కురుసం ముఖేష్ పాయం రాజులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు

# రైతు భీమా కోసం ధరఖాస్తు చేసుకోండి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మండలం లో05.06.2025 నాటికి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు 2025 పాలసీ సంవత్సరానికి రైతు భీమా కింద నమోదు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు మండల వ్యవసాయ అధికారులను 13.08.2025 లేదా అంతకు ముందు సంప్రదించాలని అభ్యర్థించారు.. 8వ పాలసీ సంవత్సరం అంటే, 2025 పాలసీ సంవత్సరం 14.08.2025 నుండి ప్రారంభమై 13.08.2026తో ముగుస్తుంది. 3. 14.08.1966 నుండీ 14.08.2007 మధ్య జన్మించిన రైతులు రైతు భీమా కింద నమోదుకు అర్హులు. 4. పుట్టిన తేదీ ఆధార్ ప్రకారం మాత్రమే పరిగణించబడుతుంది. 5. రైతు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు, రైతు మరియు అతని/ఆమె నామినీ ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు, నామినీ బ్యాంక్ ఖాతా పాస్ బుక్ జిరాక్స్ కాపీతో రైతులు ఏ ఈ ఓ లను స్వయంగా సంప్రదించాలి. 6. ఇప్పటికే నమోదు చేసుకున్న రైతులు మరియు ఏవైనా నామినీ లేదా ఇతర సవరణలు ఉంటే 12.08.2025 సవరణకు మద్దతు ఇచ్చే పత్రాలతో ఏఈఒ మరియు ఎంఏఒలను సంప్రదించవచ్చు. 7. 18 సంవత్సరాల కంటే ఎక్కువ మరియు 59 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న రైతులు మాత్రమే అర్హులు. 8. చౌటుప్పల్ మండలంలో 670 మంది నూతనంగా పట్టా పాసుబుక్ వచ్చి అర్హులయినా రైతులు మరియూ 2132 పాత పట్టాదారులు మొత్తం కలిపి 2802 పట్టాదారులు దరఖాస్తు చేసుకోవలసి వుంది ఇందులో అర్హులయినా రైతులు 13-08-2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి అని ఎం. నాగరాజు మండల వ్యవసాయ అధికారి ప్రకటనలో తెలిపారు

## టీజేఏ పాలకీడు మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా,

## నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పాశం లుకాస్ నియామకం

### నియామక పత్రాలు అందజేసిన సూర్యాపేట జిల్లా టీజేఏ అధ్యక్షుడు షేక్ సైదా, జిల్లా కమిటీ



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి.జే.ఏ)రాష్ట్ర కమిటీ ఆమోదం మేరకు సూర్యాపేట జిల్లా కమిటీ తీర్మాణం మేరకు టి.జే.ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా శనివారం పాలకీడు మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పాశం లూకాస్ ల ను నియమిస్తూ టీజేఏ జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ నందు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ పాలకీడు, నేరేడుచర్ల మండలాలలో టీజేఏ జర్నలిస్ట్ యూనియన్ ను బలోపేతం కోసం త్వరితగతిన మండల కమిటీలను పూర్తి చేయాలని ఆదేశించారు యూనియన్ కి సహకరిస్తూ యూనియన్ సమావేశాలకు హాజరవుతూ జర్నలిస్టుల హక్కుల సాధన సంక్షేమం కోసం పనిచేయాలన్నారు. అనంతరం టి.జే.ఏ పాలకీడు మండల అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, నేరేడుచర్ల మండల అధ్యక్షుడు పాశం లూకాస్ లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో టీజేఏ పాలకీడు, నేరేడుచర్ల మండల అధ్యక్షులుగా నియమించిన సూర్యాపేట జిల్లా కమిటీకి, అధ్యక్షుడు షేక్ సైదా కు, టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కు టీజేఏ అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు కు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్,టీ జే ఏ స్టేట్ జనరల్ సెక్రటరీ యం ఆర్ ఘోరీ ల కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, సూర్యాపేట జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లోజు నాగేంద్ర చారి, బయ్యారపు రవీంద్ర, మేళ్లచెరువు మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ పాల్గొన్నారు

## అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్.



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్షాబంధన్ సందర్భంగా తన చెల్లె శివరాత్రి మంగమ్మ గారితో రాఖి కట్టించుకుని అపురూపమైన. అమూల్యమైన. అమ్మలోని నాన్నలోని సగం అన్న చెల్లి తో పాటు అందరి ఆడపడుచులకు హ్యాపీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## నూతనంగా పాసుపుస్తకాలు వచ్చినవారు

## రైతు బీమాకు అప్లై చేసుకోండి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలంలోని రైతులకు తెలియజేయునది ఏమనగా ఆగస్టు 13వ తేదీ వరకు రైతు బీమా ( ఏదైనా కారణం చేత రైతు మృతి చెందినచో ప్రభుత్వం ఇవ్వు ఐదు లక్షలు) నమోదు చేయించుకోవాలని కోరుతున్నాము. జూన్ 5వ తారీఖు వరకు కొత్తగా పాస్ పుస్తకములు వచ్చిన రైతులు మీ దగ్గరలోని వ్యవసాయ విస్తరణ అధికారికి సంప్రదించి 1) రైతు ఆధార్ కార్డు 2)నామిని ఆధార్ కార్డు 3)రైతు పట్టదారు పాస్ పుస్తకము 4) రైతు బీమా ఫారం ఇచ్చి రైతు బీమా నమోదు చేయించుకోవాలి. అలాగే ఇంతకుముందు పట్టా పాస్ బుక్ ఉండి రైతు బీమా చేసుకొని 18 నుండి 59 సంవత్సరాలు వయసుగల పట్టాదారులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే గత సంవత్సరం నమోదు చేయించుకున్న రైతులు ఏమైనా తప్పులు సరి చేయించుకోవాలంటే వారు కూడా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించగలరు. మధిర మండల వ్యవసాయ అధికారి కనకం సాయి దీక్షిత్.

# యమ పాశాలుగా విద్యుత్ వైర్లు..



తిరుమలాయపాలెం, ప్రజా గొంతుకతిరుమలాయపాలెం మండలం బచ్చోడు క్లస్టర్ రాజారం గ్రామంలో పిల్లి గుట్టకు వెళ్ళు దారిలో విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో ఉన్నాయని ఆ గ్రామ రైతులు విద్యుత్ తీగలను చేతితో పట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్నారు.. గత సంవత్సరాల కాలం నుంచి లైన్ మరమ్మత్తులు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు చెబుతున్నప్పటికీ వారు నిర్లక్ష్యం వహిస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం అనే చందాగా విద్యుత్ అధికారుల తీరు కొట్టొచ్చినట్టు కనపడుతుంది.. నిత్యం మండలంలో ఎక్కడో ఒకచోట విద్యుత్ ఘాతానికి పశువులు, రైతులు వీరి నిర్లక్ష్యం వలన రైతులు రోడ్డున పడుతున్నారు.. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కొత్త విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి ఆ గ్రామ రైతుల సమస్యకు పరిష్కారం చూపించవలసిందిగా ఆ గ్రామ రైతులు కోరుతున్నారు..

### మా దృష్టికి రాలేదు మరమ్మతులు చేస్తాం.. బచ్చోడు విద్యుత్ శాఖ ఏఈ మున్నూరు భాష..

విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్న సంఘటనలో బచ్చోడు విద్యుత్ శాఖ ఏఈ మునీర్ పాషా . స్పందించారు, తీగలు కిందికి వెళ్లడుతున్నాయి అనే విషయం వారి దృష్టికి రాలేదు.. విద్యుత్ పోలో అవసరం ఉన్నది.. ఇటువంటి సమస్యలు కొన్నిచోట్ల కనిపిస్తున్నవి..మా సిబ్బందితో సమస్యను పరిష్కరిస్తాము.అని తెలిపారు,

## వంగవీడు లో జరిగే శంకుస్థాపన కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం వంగవీడు గ్రామంలో స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క కృషితో 630 కోట్ల రూపాయల నిధులతో రెండు మండలాలకు 35 వేల ఎకరాలకు సాగునీరు అందించే సంకల్పంతో ఏర్పాటు చేయనున్న జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ శంకుస్థాపన కొరకు విచ్చేయుచున్న సందర్భంగా రెండు మండలాల్లో ఉన్న రైతాంగం కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య బొగ్గుల గోవర్ధన్ రెడ్డి శీలం శ్రీనివాసరెడ్డి ఏఎంసీ డైరెక్టర్ గుడేటి బాబురావు సముద్రాల పురుషోత్తం ఓబుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం..

## రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 09(ప్రజా గొంతుక ):ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడమే కాదు%ౌ% ఆ నిబంధనలు పాటించే వారిని గౌరవిస్తామని వనపర్తి ట్రాఫిక్ పోలీసులు నిరూపించారు. రక్షాబంధన్ సందర్భంగా వనపర్తి సీఐ. కృష్ణయ్య ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వాహనదారులకు మహిళా కానిస్టేబుళ్లు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లతో రాఖీలను కట్టీ పువ్వులను స్వీట్లు పంచుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చున్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని,వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సీఐ అన్నారు. హెల్మెట్ ఉపయోగం గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్ , మహిళ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే. మేఘారెడ్డికి రాఖీలు

## కట్టిన మహిళలు, చిన్నారులు



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 09(ప్రజా గొంతుక ):రాఖీ పౌర్ణమినీ పురస్కరించుకొని వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డికి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళలు, చిన్నారులు రాఖీలను కట్టి రక్షబంధన్ శు భాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో ని మహిళలకు ఎల్లవేళలా అండగా ఉంటూ…తనవంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. ఎమ్మెల్యే. మేఘా రెడ్డికి రాఖీలు కట్టిన చిన్నారులు, మహిళలు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 10 ఆగస్టు 2025

## హాలియా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి పూజా కార్యక్రమం



నల్లగొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:09నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి పూజా కార్యక్రమం మరియు రాఖీ పౌర్ణమి సందర్భంగా రామాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కుక్కడాల ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామని సుధాకర్, బోడ నారాయణ,సలహాదారులు కొంగరి రమణయ్య, కొంగరి రవీందర్, మరియు శివాలయం అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, పద్మశాలి యువజన సంఘం గద్దె నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి హక్కులను కాలరాస్తే ఊరుకోం



ప్రజాగొంతుక: ఆగస్టు 09 :కోటపల్లి అడవిపై ఆధారపడి జీవించే ఆదివాసీల హక్కులను కాలరాసే కుట్ర చేస్తే ఊరుకోబోమని తెలంగాణా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం హెచ్చరించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటపల్లి మండలం ఆల్గామ గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంఘం సీనియర్ నాయకులు మడే వెంకటస్వామి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి చట్టాలను కాలరాస్తూ అడవిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులను తల్లి నుండి బిడ్డను వేరు చేసినట్టుగా ఆదివాసులను అడవి నుండి దూరం చేస్తున్నారని, తరతరాలుగా పట్టుపురుగులను పెంచుతూ వాటిపై వచ్చే కొద్దిపాటి ఆదాయంతో జీవనాన్ని సాగిస్తున్న అలాంటి వారిని అటవీ శాఖ అధికారులు కర్కశంగా వ్యవహరిస్తూ వారు వేసిన పట్టుపురుగులను చంపి వేయడం, మరియు ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేసి ఫారెస్ట్ ఆఫీసులలో బంధించడం చేస్తున్నారని, ఆదివాసులకు అటవీ హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఆ యొక్క వ్యవసాయ భూముల పైన అటవీ శాఖ అధికారులు పెత్తనం చెలాయిస్తూ ఆంక్షలు విధించి వ్యవసాయాన్ని ఆటంకపరుస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేసారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసి రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడం మూలంగా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తెచ్చి వ్యవసాయాలు చేసి అప్పులు కట్టలేక పేదరికంలోకి కూరుకుపోతున్నారని, పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసి రైతులు క్రాఫ్ లోన్ ఇవ్వాలని ప్రభుత్వానికి మరియు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు అంటే ఈ ప్రభుత్వాలకు ఆదివాసీ ప్రజలంటే ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చని, పైకి మాత్రం మేము ఆదివాసుల కోసమే పని చేస్తున్నాము అంటారు కానీ ఆదివాసి చట్టాలను ఏమాత్రం కూడా రాజకీయ నాయకులు, అధికారులు గౌరవించరు వాటిని కాపాడరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వాలు మేలుకొని ఆదివాసులపైనే జరిగే అన్యాయాలను, దురాక్రమాలను అటవీ అధికారుల వేధింపులను అరికట్టి పొడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వాలని పున్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడే వెంకటస్వామి,చాకటి శేఖర్, కుమురం సమ్మయ్య, ఏనుక రమేష్, మాజీ సర్పంచ్ కుమ్మరి సంతోష్, తలండి ముత్తయ్య, తలండి రాజేష్, అంబేద్కర్ సంఘం నాయకులు దాగామ వలి హైదర్, తలండి సంపత్, మడే గణేష్, శంకర్, రామ్ చందర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 09 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తా లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ....జాతీయ కాంగ్రెస్ దేశానికి ఎంతోమంది గొప్పనాయకులను అందించిందని కొనియాడారు. జాతీయ యువజన కాంగ్రెస్ కు ప్రతినిత్యం వహిస్తున్న నాయకులకు, మహిళ నాయకురాలకు,కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్.ఎస్.యు.ఐ మాజీ అధ్యక్షులు కూన రఘు గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ సురేష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనరల్ సెక్రటరీ నిఖిల్ సాయి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, జిల్లా యువజన నాయకులు, నియోజకవర్గం యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## పటేల్ గూడ లో ఇది ఒక సామాన్యుడి ఆవేదన,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు ఆగస్టు 9,పటేల్ గూడా లో పండగపూట నరకయాతనఅనేక సమస్యలతో సతమతమవుతున్న కాలనీవాసులు,పండగను పురస్కరించుకొని చుట్టం రావడానికి లేదు,కాలనీలో ఉన్నవాళ్లు బయటకి పోవడానికి లేదు,డెవలప్మెంట్ కాలేదంటే కోపం మున్సిపల్ ఆఫీస్ కు పలుమార్లు సమస్యలను పరిష్కరించమని రోడ్లు వేయమని వెళ్లినా!పనిచేయరు చేసే వాళ్ళని చేయనివ్వరు,నిస్సహాయులు అవకాశవాదులు అవగాహన లేని అధికారమే ముఖ్యం అనుకునే నాయకులు పెత్తందారులు ఉన్నన్ని రోజులు ఈ విధంగానే జరుగుతుంది.



## కొలన్ హన్మంత్ రెడ్డికి రాకీ కట్టిన మహిళలు


కుత్బుల్లాపూర్ ఆగస్ట్ 09 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని బాచుపల్లి లోని తన నివాసం వద్ద కలిసి, రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... అనుబంధాల వేడుకను ఆనందోత్సాహలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి అక్కా చెల్లెళ్లందరికీ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా మహిళల రక్షణ, సంక్షేమం అందుబాటులో ఉంటుందని తెలిపారు.



## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి జన్మదిన వేడుకలు.

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మునుగోడు నియోజకవర్గ మర్రిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మర్రిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ వెల్త్ సెంటర్ ను సందర్శించి చికిత్సపొందుతున్నటువంటి రోగులకు మర్రిగూడ మండల సిహెచ్ సిలో డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి రోగులను పరామర్శించి రోగులకు బ్రెడ్లు ,పండ్లు, ఫలాలు, కాంగ్రెస్ కార్యకర్తలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు , మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచులు దండేటి కర్ అంజయ్య, వెంకటయ్య ,బిచ్చు నాయక్, జంగిల్ రవి ,మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, అందుగుల ముత్యాలు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడాల అల్వాల్ రెడ్డి, నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షమాచారి, రాజు నాయక్, పోనుగొంటి శేఖర్, పగడాల లింగయ్య, మే తరి శంకర్, రావుల రాములు ఎలిమినేటి సత్తిరెడ్డి, గ్యార వెంకటేష్, మహేష్, బి వెంకటేష్ భాస్కర్ ,రవీందర్ రెడ్డి యాదయ్య ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు అందజేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి




వనపర్తి జిల్లా : ఆగస్టు 9 ( ప్రజా గొంతుక) వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు రాజేశ్వరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రభుత్వం తరపున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు చెక్కును అందించారుఈ సందర్భంగా లబ్ధిదారు రాజేశ్వరి మాట్లాడుతూ గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారులు చుట్టూ తిరిగిన పట్టించుకోలేదనిబికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్ను నాకు పిలిచి అందజేశారనిఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి 1 లక్ష రూపాయల బిల్లును ఎమ్మెల్యేనే స్వయంగా వచ్చి అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందని ఆమె ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఆగరం ప్రకాష్, రవి నాయక్, బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మున్నూరు జయకర్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, శ్యామ రాజు, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కార్మిక నాయకులు చింతల నాగరాజుకు రాఖీ కట్టిన సిస్టర్స్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 09 ( ప్రజా గొంతుక )రాఖీ పౌర్ణమి సందర్భంగా కార్మిక నాయకుడు చింతల నాగరాజు నివాసంలో చెల్లెల్లు భవానీ దేవి ఉమాదేవి నాగరాజు కు రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాగరాజు కుత్బుల్లాపూర్ నియోజకవరర్గ అక్కచెల్లెళ్ల అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎల్ ఒ సి మంజూరు చేసిన మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి



ప్రజా గొంతుక భీమారం మండల రిపోర్టర్: గౌరవ తెలంగాణ రాష్ట్ర కార్మిక , మైనింగ్,పరిశ్రమల మంత్రివర్యులు శ్రీ గడ్డ వివేక్ వెంకటస్వామి నిరుపేద మహిళా సెగ్యం లక్ష్మీ భర్తపేరు బొందయ్య, అపరేషన్ కొరకు సీఎం సహాయ నిధి నుండి 2,50,000/- %బాజ% మంజూరు చేశారు. భీమారం మండల నాయకుడు కొక్కుల నరేష్ , మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టి కీ తీసుకెళ్లగా అత్యవసర సమయంలో ఉన్న సెగ్యం లక్ష్మీ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యం తో బాధపడుతున్నారు అని తెలపగానే స్పందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సెగ్యం రాజం, కోట రమేష్ , ఆవిడపు మహేష్,జరుపుల రమేష్ , పుట్ట కుమార్ లు పాల్గొన్నారు.

## రక్షా బంధన్ కి దూరంగా బస్సు డ్రైవర్లు.

### డ్రైవరన్నల రాక కోసం అక్కాచెల్లెళ్ల ఎదురుచూపులు.





మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:09:: దేశ వ్యాప్తంగా ప్రజలు రాఖీ పండుగ వేడుకలు జరుపుకుంటున్నారు. రక్షా బంధన్ అనేది అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. కానీ డ్రైవరన్నలు మాత్రం వారి మనసు చంపుకుని బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు, తోటి అక్కాచెల్లెళ్ళను, ప్రయాణికులను, పల్లెవెలుగు బస్సుల్లో పదిలంగా వారి ఇంటికి చేర్చుతున్నారు, వారి మనో భావన ఎవరికి చెప్పిన తీరనిది, రాఖీ పండుగ రోజు అక్కాచెల్లెళ్ళు వారి అన్నదమ్ములకు రాఖీ కట్టడానికి ఇంటికి వస్తే, ఆ అన్న పండుగ రోజు రాత్రయిన ఇంటికి రాకపోయే అని వారి ఎదురుచూపులు, కానీ ఆ డ్రైవరన్న అతని వృత్తిలో నిమగ్నమై బాధ్యత వహిస్తున్నాడు, ఇది ఇలా ఉండగా, రాఖీ పండుగ రద్దీతో జేబీఎస్ కిక్కిరిసిన సంఘటన చోటుచేసుకుంది, తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్,మెదక్,కరీంనగర్ ఖమ్మం జిల్లాలు, పలు ప్రాంతాలకు వెళ్లే బస్సుల దగ్గర జనం బారులు తీరారు, అట్టి ప్రయాణ ప్రాంగణంలో ఉన్నటువంటి, బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మహిళలు మాట్లాడుతు, డ్రైవరన్న మీ మేలు మేము మరవనిదనీ, రవాణా వ్యవస్థలో కీలకపాత్ర పోషించే వారు ఎవరైనా ఉన్నారు అంటే మొదటగా తలుచుకునే పేరే డ్రైవరన్నలనీ అన్నారు, ఇలా డ్రైవరన్నలు ప్రజాలను సురక్షితంగా ఇంటికి చేర్చడం లో ప్రధాన పాత్ర పోషిస్తూ పలు సంబంధిత రవాణాలో, తమదైన శైలిలో విధులు నిర్వహిస్తున్నారు. అటువంటి డ్రైవరన్నలు రాత్రివేళ నిద్రను త్యాగం చేస్తూ వాహనాలను నడుపుతూ, మీరు రక్షా బంధన్ కి దూరంగా ఉంటూ మమ్ములను అదే రక్షా బంధన్ కి దగ్గర చేస్తున్న గొప్ప మహనియత ఉన్నటువంటి మీకు ప్రత్యేక ధన్యవాదాలనీ, రక్షా బందన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## సోదర,సోదరీమణుల బంధం అమూల్యం డా "వాకిటి శ్రీహరీ

ప్రజ గొంతుక ప్రతినిధి మక్తల్:-09/08/2025రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి సోదరీమణుల రాఖీ కట్టింపునారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో ఘనంగా రాఖీ పౌర్ణమి పండగ జరుపుకున్నారు ప్రేమ, ఆప్యాయతలు, ప్రోత్సాహం నా జీవితానికి మార్గదర్శకం మంత్రి శ్రీహరిరాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర%-%సోదరీమణుల అనురాగ బంధాన్ని ప్రతిబింబించే విధంగా, మహిళలు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సోదరీమణులు చిన్ననాటి నుంచీ చూపిన ప్రేమ, ఆప్యాయతలు మరియు ప్రోత్సాహం తన వ్యక్తిగత ఎదుగుదలకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. సోదర%-%సోదరీమణుల బంధం సమాజంలో స్నేహం, అనురాగం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే అమూల్యమైన సంప్రదాయమని ఆయన అన్నారు.మంత్రివర్యులు సోదరీమణులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ బంధం ఎల్లప్పుడూ అటుటి నిలిచి మరింత బలపడాలని ఆకాంక్షించారు.



## పేద విద్యార్థికిలాప్టాప్ ను అందజేసిన సోషల్ రెస్పాన్సిబిలిటీ సారథి.

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లాఅలంపూర్,తాలూకాఉండవెల్లిమండలంఉండవెల్లిగ్రామానికిచెందిన ఎం కిరణ్ కుమార్ తండ్రి ఎంఎలీషాతనవిద్యభ్యాసంను1వతరగతినుండి పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఉండవెల్లిచదివిఇంటర్మీడియట్,గురుకులకళాశాలమదనాపురంలోచదవడంజరిగింది ప్రస్తుతం బీటెక్ సి ఈ సి కోర్స్,మల్లారెడ్డిఇంజనీరింగ్,కళాశాలహైదరాబాద్,నందుఫ్రీసీట్,తీసుకొనిచదువుతున్నాను పేదరికంలోఉన్నాకూడా ఎంతో కష్టపడి ప్రభుత్వ పాఠశాలలోచదువుకొని ప్రస్తుతంబీటెక్,ఫైనల్,ఇయర్,కాబట్టితనపైచదువులకుఅవసరమయ్యే ఒక లాప్టాప్ ను వారి తల్లిదండ్రులకుసమ కూర్చే ఆర్థిక స్థోమత లేక సోషల్ రెస్పాన్స్ బెలిటీటీంనుఆశ్రయించగా టీం రథసారథిఅశోక్ సారథ్యంలోగద్వాలలోనిరాజీవ్,మార్గ్,నందుగల శృతి వనం నందు మా సోషల్ రెస్పాన్స్ బిలిటీటీమ్,సభ్యులు సామాజిక బాధ్యతగా భావించి వారి చేతుల మీదుగా ఆ అబ్బాయికీ ల్యాప్టాప్,నుఅందజేయడంజరిగింది. ఈ కార్యక్రమంలోవెంకట్రాముడు,నగేష్,సంజీవ్, బెంజ వేన్ రామన్న,నరసింహ,అశోక్,తదితరులుపాల్గొన్నారు.



## నేడు మెదక్? పట్టణంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పట్టణంలో విద్యుత్తు స్తంభాలు, వైర్ల మరమ్మతులు, తదితర పనుల నిర్వహణమెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ మోహన్?బాబుప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది ఆగస్టు 9) ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అంతరాయం లేకుండా అందించేందుకు జిల్లా కేంద్రమైన మెదక్?, పిల్లికొట్టాల్? సబ్?స్టేషన్ల పరిధిలో విద్యుత్తు స్తంభాలు, వైర్ల మరమ్మతులు, ట్రీ కటింగ్? తదితర విద్యుత్తు సంబంధిత మరమ్మతు పనులు నిర్వహించనున్నందున ఆదివారం మెదక్? పట్టణంలోని అవసరమైన ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ విద్యుత్ శాఖ ఏడీఈ మోహన్?బాబు, మెదక్? పట్టణ ఏఈ నవీన్? శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు తీగలను సరి చేయడం, కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు ఇతర పనులు చేపట్టనున్న దృష్ట్యా ఆదివారం పట్టణంలో ఆయా ప్రాంతాల్లో పనులు చేపడుతున్నందున ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పనులు నిర్వహించే ప్రాంతాల్లో అవసరమైన చోట్ల విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో పట్టణ ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్?బాబు, ఏఈ నవీన్? ? కోరారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన పృథ్వీరాజ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పట్టాన్చెరు ఆగస్టు 9,రాఖీ పౌర్ణమి సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు సోదరీమణులు, బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ ని ఆయన కార్యాలయంలో కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ సోదరీమణులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ కులమతాలకు అతీతంగా సోదర%-%సోదరీమణుల అనుబంధానికి ప్రతీక. ఈ పండుగ మనసుల్లో ప్రేమ, విశ్వాసం, ఐక్యతను పెంపొందిస్తుంది. ప్రతి సోదరుడు సోదరీమణుల రక్షణ బాధ్యతను హృదయపూర్వకంగా స్వీకరించి, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని కాపాడాలి అని పేర్కొన్నారు. ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ ఐదుగుళ్ల పోచమ్మ బోనాలు,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 9,రేపు ఆదివారం 10 ఆగస్టు తేదీ నాడు రామచంద్రపురంలో జరిగే శ్రావణ మాస శ్రీశ్రీశ్రీ ఐదుగుడిల పోచమ్మ బోనాల సందర్భంగా, మన రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి బోనాల పండుగకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంటా అంజయ్య కురుమ , టౌన్ ప్రెసిడెంట్ గోవింద్ కురుమ , సర్కిల్ ప్రెసిడెంట్ పరమేశ్ , బీ ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ తొంటా కృష్ణ కాంత్ , శ్రవణ్ , గణసేన యూత్ సభ్యులు వెంకట్ రెడ్డి , మహేందర్ రెడ్డి , కొండల్ , వర్తక సంఘం జైరాం , రావి , ప్రవీణ్ , నాగభూషణం చారి , యూత్ సభ్యులు శైలేష్ , రావి , ప్రమోద్ తదితరులు హాజరయ్యారు.



## తమ్ముడు మీద అక్కయ్య అనుబంధం రక్ష బంధన్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 9 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ రాఖీ పండుగ అనేది అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళ మధ్య అనుబంధాన్ని బలోపేతం చేసే పండుగ. ఈ రోజున, సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, అతని క్షేమాన్ని కోరుకుంటుంది. బదులుగా, సోదరుడు తన సోదరికి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేస్తాడు. ఇది ప్రేమ, రక్షణ మరియు సోదరభావానికి ప్రతీక. రాఖీ పండుగ యొక్క విశిష్టత: అనుబంధాన్ని పటిష్టం చేస్తుంది:రాఖీ పండుగ సోదర సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమానురాగాలను గుర్తుచేస్తుంది మరియు వారి బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది. రక్షణకు ప్రతీక:రాఖీ కట్టడం అనేది ఒకరికొకరు రక్షణ కల్పిస్తామని చేసే వాగ్దానానికి గుర్తు. సోదరి తన సోదరుడిని చెడు నుండి రక్షించమని కోరుకుంటుంది, మరియు సోదరుడు తన సోదరిని అన్ని హానిల నుండి కాపాడుతానని మాట ఇస్తాడు. సమాజంలో ఐక్యత:రాఖీ పండుగ కేవలం కుటుంబాల మధ్యనే కాకుండా, సమాజంలో కూడా ఐక్యతను పెంపొందిస్తుంది. పౌరాణిక ప్రాముఖ్యత:రాఖీ పండుగకు సంబంధించిన పురాణ కథలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, మహాభారతంలో కృష్ణుడికి ద్రౌపది రాఖీ కట్టిన సందర్భం ఉంది, అని కొందరు చెబుతారు. సాంస్కృతిక ప్రాముఖ్యత:రాఖీ పండుగ భారతదేశంలో మాత్రమే కాకుండా, ఇతర దేశాలలో కూడా జరుపుకుంటారు. ఇది భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగంగా ఉంది. రాఖీ పండుగను ఎందుకు జరుపుకోవాలి? రాఖీ పండుగను జరుపుకోవడం ద్వారా, సోదర సోదరీమణులు ఒకరికొకరు తమ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేస్తారు. ఈ పండుగ వారి మధ్య బంధాన్ని మరింత బలంగా చేస్తుంది. అంతేకాకుండా, రాఖీ పండుగ అనేది ఒక సాంస్కృతిక మరియు సామాజిక కార్యక్రమం, ఇది కుటుంబ సభ్యులను ఒకచోట చేర్చి, వారి మధ్య ప్రేమని పంచుకునేలా చేస్తుంది.

## సోదర భావానికి రాఖీ పండుగ ప్రతీక

ప్రజా గొంతుక న్యూస్ 09 08 2025మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో శనివారం నాడు



రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని అన్న తమ్ముళ్లకు అక్క చెల్లెలు రాఖీలు కట్టి అన్నా తమ్ముళ్ల అక్క చెల్లెల ఆప్యాయతను పంచుకొని సుఖశాంతులతో ఉండాలని రాఖీ పౌర్ణమి అనేది అన్న తమ్ముళ్ల అక్కాచెల్లెళ్ల పవిత్రమైన రక్త సంబంధాన్ని సంవత్సరానికి ఒకసారి అయినా జ్ఞాపకార్థం చేసుకుని పండగ రాఖీ పౌర్ణమి రోజు నిర్వహించుకుంటారని పలువురు సోదరీమణులు తెలియజేశారు నేటి సమాజంలో బంధాలు రక్త సంబంధాలు ఆస్తుల కోసం తెగ టెంపులు చేసుకునేటువంటి అన్నదమ్ములను తమ ఇంటి ఆడపడుచులు పుట్టింటికి వచ్చి అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి గత బంధాల స్మృతులను జ్ఞాపకం చేసి బంధాలు బాంధవాలను గుర్తుచేసిన సోదరీమణినికి లాంచనంగా తమ సోదరులు కొద్దిగా గొప్పో ఇచ్చినటువంటి కానుకలను స్వీకరించి వెళ్లిన ఆడపడుచు లకు వారి యొక్క దీవెనలు ఎల్లవేళలా తమపై ఉండాలని కోరుకుంటూ రాఖీ కట్టిన అక్క చెల్లెలకు ప్రతి అన్న తమ్ముళ్లపై ప్రేమ ఆప్యాయతలు ఎల్లవేళలా ఉండాలని ప్రతి ఒక్క సోదరి మనులు కోరిక అని పలువురు మహిళలు తెలియజేశారు

## రమేష్ మృతి పత్రికా లోకానికి తీరని లోటు




వనదుర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం రాజ్ కుమార్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 9(జర్నలిస్టు రమేష్ మృతి పత్రికలోకానికి తీరని లోటు అని వనదుర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం రాజ్ కుమార్ తెలిపారు మెదక్ పట్టణానికి చెందిన కమ్మరి రమేష్ శనివారం రాత్రి ఆకస్మిక మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు, కమ్మరి రమేష్ మెదక్ పట్టణంలో గత కొంతకాలంగా ఓ పత్రికలో విలేకరుగా విధులు నిర్వహిస్తున్నారు, రమేష్ ఆకస్మిక మరణం స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు తమ మధ్యలో లేడు అన్న వార్త విన్న స్నేహితులు జీర్ణించుకో బోతున్నామన్నారు రమేష్ కు ఇద్దరు కుమారులు భార్య ఉన్నారు, ప్రభుత్వం రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు

## మాగనూర్ పోలీస్ హెచ్చరిక

ప్రజ గొంతుక ప్రతినిధి:-నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో జోరుగా వర్షం




కురువడంతో ప్రజలు వ్యవసాయ పనులకు వెలేవలు పలుమార్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తంగా వుండాలి విద్యుత్ స్తంభాలు తాకరాదు.మట్టి మిద్దె కింద వుండరాదు వగులు కుంటలు లకు దూరంగా వుండాలి ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అతివేగం ప్రదాకారం వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలి తెలిపారు సంగం బండ రిజర్వాయర్ కింద వచ్చే గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా కర్ణాటక మరియు మన రాష్ట్రంలో అధికముగా వర్షం పడుతుండటం వలన వర్షపు నీరు ఎక్కువగా సంఘం బండ రిజర్వాయర్కు చేరుతున్నది, సంగం బండ డ్యామ్ సంబంధించిన ఇరిగేషన్ అధికారులుసంఘం బండ డ్యాం ఒక గేటు తెరవబడినది కావున సంఘం బండ రిజర్వాయర్ కింద ఉన్న గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మగానూర్ పోలీస్ హెచ్చరిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాగనూరు పోలీస్ స్టేషన్...?

## గద్దెరగాడి పద్మావతి కాలానిలో ఇంట్లో చొరబడి 13 తులాల బంగారు ఆభరణాలు దొంగతనం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణాపూర్ శనివారం గద్దరాగడి పద్మావతి కాలనీలో నూతనంగా నిర్మించుకున్న ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని దొంగలు బంగారం ఎత్తుకెళ్లాలని సమాచారంతో ఎస్సై రాజశేఖర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ భూపాలపల్లిలో సింగరేణి ఉద్యోగం చేసే మేకల రాజయ్య పద్మావతి కాలనీలో కొత్త ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నాడని, నిన్న అనగా 8-8-2025 రోజున వరలక్ష్మి వ్రతం ఉన్నందున, భూపాలపల్లి నుండి కుటుంబ సమేతంగా కొత్త ఇంటికి వచ్చి పూజ తర్వాత రాత్రి సుమారు 11:00 గంటలకు అందరు పడుకొని నిద్రపోయామని, మరుసటి రోజు ఉదయం సుమారుగా 03:00 గంటలకు నిద్రలేచి చూసే సరికి ఇంటిలోని వస్తువులు చిందరవందరగా పడవేసి ఉన్నాయని,నిద్రపోయే ముందు బ్యాగులో పెట్టినటువంటి 13 తులాల బంగారు ఆభరణాలు కనపడలేదని, వాటి విలువ 2,86,000/- వరకు ఉంటుందని బాధితుడు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పై అధికారుల ఉత్తర్వుల ప్రకారం దొంగలను పట్టుకునేందుకు సి సి కెమెరాలను పరిశీలించి ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామములో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు సామూహిక శ్రీమంతాలు సామూహిక అక్షరాభ్యాసాలు సామూహిక అన్నప్రాసనలు జరిగాయని అంగన్వాడీ టీచర్స్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ విచ్చేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి చాలా చక్కగా వివరించారు ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ స్వప్న విజయలక్ష్మి సోనీ శైలజ ఆయాలు పార్వతమ్మ,భూదేవి, ఇందిర,తల్లులు గర్భిణి స్త్రీలు బాలింతలు హాజరైనారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 10 ఆగస్టు 2025



## ఈదుల వాగు బ్రిడ్జి నిర్మాణాన్ని
# తక్షణమే పూర్తిచేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఎం కార్యదర్శి ఎండి జాంగిర్ సిపిఎం పోరుబాట కార్యక్రమంలో పాల్గొని చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో మాట్లాడుతూ నేలపట్ల వర్కట్పల్లి గ్రామాల మధ్యలో ఉన్న ఈదుల వాగు బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని ఆ గ్రామాల ప్రజలు అనేక ప్రమాదాల గురవుతూ మొన్న వర్షానికి వరదలో కొట్టుకుపోయిన బైకులు కార్లు ఆ గ్రామాలలో ఉన్న ప్రజలు రైతులు విద్యార్థులు ఆ వాగు దాటలేక పిల్లలు స్కూల్కు వెళ్లలేక రైతులు పొలాల కాడికి వెళ్లలేక అనేక రకంగా ఇబ్బంది గురవుతున్నారు అదేవిధంగా నేలపట్ల సంగెం రోడ్డు మధ్యన ఉన్న నాణ్యతలేని బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల ఆ బ్రిడ్జి మొన్న వర్షానికి కొట్టుకపోవడం జరిగింది. తక్షణమే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి లు వలిగొండ చౌటుప్పల మండలాల మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణ రోడ్డు సమస్యను జిల్లా కలెక్టర్, ఆర్డీవో తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగీర్ డిమాండ్ చేశారు.అధికారులు స్పందించని పక్షంలో ఆ గ్రామాల ప్రజలను సమీకరించి చౌటుప్పల్ ఆర్ డి ఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని ఎండి జాంగిర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గుకృష్ణారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు రాగిరి కిష్టయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్ మండల కమిటీ సభ్యులు యనమల సంజీవ శాఖ డబ్బుట్టి బక్కయ్య మాజీ ఎంపీటీసీ బత్తుల శంకర్ సీనియర్ నాయకులు బుట్టి కృష్ణ గుర్రం కృష్ణ డివైఎఫ్ఐ బత్తుల వేణు ఇట్టగోని మల్లేశం డబ్బుటి భాను యనమల్ల నవీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 09 (ప్రజాగొంతుక) : రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని హఫీజ్ పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, బోయిని మహేష్- అనూష యాదవ్ మహిళా మోర్చా నాయకురాలతో శేరిలింగంపల్లి మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ రక్షాబంధన్ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ రాఖీ మన సనాతన సంస్కృతిలో కేవలం సోదర సోదరీల బంధమే కాదు, అది విశ్వాసం, రక్షణ, బాధ్యతల ప్రతీక అని, ఈ పవిత్ర బంధం సమాజాన్ని ఏకం చేస్తూ, సేవా భావంతో దేశ నిర్మాణం వైపు నడిపిస్తుందని ఆయన పేర్కొంటూ, ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు.

### ఘనంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్
# జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి ప్రతినిధి ఆగష్టు 09 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదినం వేడుకలు అభిమానులు, కార్యకర్తలు, నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్, నాయకులు, కార్యకర్తలు, శ్రేయభిలాషులు, అభిమానులతో కలిసి శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే గాంధీ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు....



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 09 (ప్రజాగొంతుక) : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ రక్షా బంధన్ వేడుకలను శనివారం వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులు, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, సీనియర్ మహిళ నాయకురాలు చంద్రిక ప్రసాద్, నియోజకవర్గం మహిళలు, ఎమ్మెల్యే గాంధీని కలిసి రాఖీలు కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే అపూర్వమైన, అపారమైన ప్రేమకు రక్షా బంధన్ ప్రతీక. ఈ పండుగ మీ బంధాలను మరింత మధురంగా మార్చాలని, పరస్పర ఆప్యాయతను, సామరస్యాన్ని మరింత బలపరచాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.



## కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ మునుగోడు ముద్దుబిడ్డ పేదల పెన్నిధి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజెస్తు, నిండు నూరేళ్ల సౌభాగ్యవతిగా వర్ధిల్లాలని శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు మరియు శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ మరియువ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం చౌటుప్పల్ బొబ్బిళ్ల మురళి కోరారు.



## మల్యాల లో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

ప్రజా గొంతుక/మల్యాలమల్యాల మండల కేంద్రంలో సోనియా గాంధీ గుడి వద్ద యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసిన నాయకులు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి మరియు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ ఆది రెడ్డి లక్ష్మారెడ్డి లక్ష్మణ చారి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, శ్రీకాంత్, ఇమామ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగుల పేట సంజీవ్, కటకం వినయ్, వెంకటేష్, భగత్, కిషన్, మల్లేశం, శంసోద్దీన్,సల్మాన్, సంపత్, శ్రీనివాస్, మొసీన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగ పూట విషాదం
## నిద్రలోనే ప్రాణాలు విడిచిన యువకుడు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 09 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ రాఖీ పండుగ పూట ఆ గ్రామంలో విషాదం నింపింది. గొల్లపెల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో రాఖీ పండుగకు అక్క బంధువులు రాగా రాఖీలు కట్టిన అనంతరం భోజనం చేసి పడుకున్న యువకుడు నిద్రలోనే ప్రాణాలు విడిచిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామంలోని గరిగంటి అనిల్ (24) అనే యువకుడు హైద్రాబాద్ లో పీజీ చదువుతున్నాడు. రాఖీ పండుగకు నాలుగు రోజుల క్రితం ఇంటికి రాగా అక్క, బంధువులు రాఖీ కట్టిన అనంతరం భోజనం చేసి మధ్యాహ్నం పడుకున్నాడు. సాయంత్రం నిద్ర లేపడానికి వెళ్లగా చప్పుడు లేక పోవడంతో వెంటనే ప్రభుత్వ అస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. కాగా నిద్రలోనే హార్ట్ ఎటాక్ వచ్చినట్లు భావిస్తున్నారు.

### ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## మెగా ఉచిత వైద్య శిబిరం




శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 09 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధి వివేకానంద సేవా సంఘం వృద్ధుల ఆశ్రమంలో చందానగర్ మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, దంత, రక్తపోటు, షుగర్, పల్స్, ఈ.సీ.జీ. మరియు ప్యాప్స్మియర్ ( గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) మొదలైన పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ భార్గవ్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ అబ్రహం లింకన్ (అంకాలజిస్ట్), డాక్టర్ షమీర్(కౌడెంటల్) తదితరులు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురవుతున్నారు అని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం కనుక కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం, యోగా, ధ్యానం, నడక, కనీసం 40 నిమిషాలు చేయాలి, సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకుంటే, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆశ్రమ నిర్వాహకులు సుందర ప్రసాద్, సంఘ సేవకుడు వెంకట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, విష్ణు ప్రసాద్ మరియు హాస్పిటల్ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో వృద్ధులు, పిల్లలకు 90 మందికి వైద్యసేవ అందించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టిన మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి.



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు. అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక అయిన రాఖీ పూర్ణిమ పర్వదినం సందర్భంగా శనివారం హైదరాబాదులోని మంత్రుల సముదాయంలో మంత్రి సీతక్క తో పాటు కలిసి గుర్రంపోడు మండల మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి రాఖీ కట్టారు.ఈ సందర్భంగా తనకు రాఖీ కట్టిన మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డిని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి అభినందించారు. సోదర భావంతో మహిళామణులు తనకు రాఖీ కట్టినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

# సారు జర మా ఊరి రోడ్డును పట్టించుకోండి

నర్సింగ్ బట్ల గ్రామ రహదారి దుర్భర పరిస్థితి %-% ప్రజల ఇబ్బందులు

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:09



నల్గొండ మండలం నర్సింగ్ బట్ల గ్రామం నుండి ముత్యాలమ్మ గూడెం వెళ్లే రహదారి వర్షాల కారణంగా బురదమయమై, గుంతలతో నిండిపోయింది. వర్షం పడకపోయినా కూడా నీరు నిల్వ ఉండటం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్కూల్, కాలేజీ విద్యార్థులు, రైతులు, వృద్ధులు ప్రతిరోజు ఈ దారిలో ప్రయాణిస్తూ ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. స్థానికులు పలుమార్లు అధికారులకు రహదారి మరమ్మత్తుల కోసం విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. తక్షణమే రహదారి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

RNI:TGTEL/25/A1032 ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
PRAJA GONTHUKA NEWS

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

విన్నుత రీతిలో వెలబడకు విశేష
ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక
(RNI:TGTEL/25/A1032)
తెలుగు దినపత్రిక మరియు
ప్రజా గొంతుక ఛానల్ కు
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్
రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో
జిల్లాల వారీగా
స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల
వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా
విలేకరులు కావలెను.




Cell:9948686969 ,96763 33440